అపరే = మఱికొందఱు, సర్వాణి = సమస్తములయిన, ఇంద్రియకర్మాణి = జ్ఞానేంద్రియములయొక్క క్రియ, కర్మేంద్రియములయొక్క క్రియ, వ్యాపారములను, ప్రాణకర్మాణి = ప్రాణవాయువు మొదలుగాఁగలపదివాయువులయొక్క క్రియ వ్యాపారములను, జ్ఞానదీపితే = (చముడుచేతవలెనే) జ్ఞానముచేత ప్రజ్వలింపచేయఁబడిన, ఆత్మసంయమయోగాగ్నౌ = (స్వస్వరూపమైన) ఆత్మయందుమనస్సునునిరోధించుటయే స్వరూపముగాఁగల యోగమనియెడు నగ్నియందు, జుహ్వతి = హోమమునుచేయుచున్నారు.

And others sacrifice all the activities of the senses and the Pranas (vitalities) in the fire of the Yoga of self-restraint, kindled by knowledge.

---::0::---

Com. భాష్యం.

కించ సర్వాణీతి॥ సర్వాణీంద్రియకర్మాణిఇంద్రియాణాం కర్మాణిఇంద్రియకర్మాణి తథాప్రాణకర్మాణి ప్రాణోవాయురాధ్యాత్మికస్తత్కర్మాణ్యాకుంచనప్రసారణాదీని తానిచ అపరే ఆత్మసంయమయోగాగ్నౌ ఆత్మనిసంయమః ఆత్మసంయమస్సఏవ యోగాగ్నిస్తస్మిన్నాత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి ప్రక్షి

పంతిజ్ఞానదీపితే స్నేహేనేవ ప్రదీపో వివేకవిజ్ఞానేనోజ్జ్వలభావమాపాదితే జుహ్వతి ప్రవిలాప యంతీత్యర్థః॥

ఇంద్రియకర్మాణి means the functions of the senses; ప్రాణకర్మాణి means the functions of the vital air in the individual body such, as contraction, expansion &c. All the functions of the senses and the vital airs beeome dissolved in the fire consisting of the Yoga of self-restraint kindled into a flame as if with the oil of discriminative knowledge.

———:o:———

తాత్పర్యము.

జ్ఞానకర్మేంద్రియముల యొక్కయు ప్రాణాది పంచకముల యొక్కయు, కర్మములను చమురుచేతనువలెనే వివేకజ్ఞానముచేత ప్రజ్వలింపబడిన ఆత్మయందు మనస్సును నిరోధించుట యే స్వరూపముగాఁగల యోగమనియెడు వహ్నియందు కొందరు హోమమును చేయుచున్నారు అనఁగా ఆత్మయందు యోగి చిత్తమును నిలుపునపుడు సర్వేంద్రియప్రాణాదివ్యాపారము నశించును.

Notes.

ఇంద్రియ :— The organs of action and perception are referred to; the five vital airs ప్రాణాపానవ్యానోదానసమాన and the secondary ones నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయ are the pranas.

సంయమయోగ :— ధ్యానము, ధారణము, సమాధి, ఈత్రయముఁ సంయమమని పేరు. ఈమూఁటిచేతను ప్రత్యేకవస్తువందు మనోనిగ్రహమగుచున్నది. ఆత్మయందు మనస్సును నిరోధించుటే యోగము (ఆత్మని సంయమో ధ్యానైకాగ్ర్యం స ఏవ యోగః) సంయమాగ్ని అనఁగా ధ్యానధారణసమాధులే స్వరూపముగాఁగల అగ్ని. యోగి ఎప్పుడు ఆత్మయందుమనస్సును నిరోధించునో అప్పుడే సర్వేంద్రియవ్యాపారము నశించును.

This verse refers to another yagna (యజ్ఞాంతరం కథయంతి). The sense of the verse is "సర్వమపి వ్యాపారం నిరుధ్య ఆత్మని చిత్తసమాధానం కుర్వంతి"

ధ్యానదీపితే :— "జ్ఞానేన ధ్యేయ విషయేణ దీపితే ప్రజ్వలితే ధ్యేయం సమ్యక్ జ్ఞాత్వా తస్మిన్ మనః సంయమ్య తాని సర్వాణి కర్మాణి ఉపరమయంతి"

ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే।
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయస్సంశితవ్రతాః ॥ 28

—::0::—

టీక.

అపరే = మఱికొందఱు, ద్రవ్యయజ్ఞాః = పుణ్యతీర్థములయందు ద్రవ్యములనిచ్చుటయనియెడుయజ్ఞముగలవారు, అపరే = మఱికొందఱు, తపోయజ్ఞాః = కృఛ్రము, చాంద్రాయణము మొదలుగాగల తపస్సే యజ్ఞముగాఁగలవారు, అపరే = మఱికొందఱు, యోగయజ్ఞాః = ప్రాణాయామప్రత్యాహారాదులే స్వరూపముగాఁగల (లేక) చిత్తవృత్తినిరోధమే స్వరూపముగాగల యోగమేయజ్ఞముగాఁగలవారు, అపరే = మఱికొందఱు, స్వాధ్యాయజ్ఞానయజ్ఞాః = నియమపూర్వకముగ ఋగ్వేదము మొదలుగాఁగల వేదములనుచదువుట, ఆవేదములయొక్కయు, వేదాంగములయొక్కయు, అర్థమును చక్కగా తెలిసికొనుట, అనునవియే యజ్ఞముగాగలవారు, అపరే = మఱికొందఱు, యతయః = (మోక్షమునుగురించి) ప్రయత్నముచేయువారై, సంశితవ్రతాః = మిగులదీక్షములయిన వ్రతములుకలవారు (ఇట్టుగాదేని) అపరే = మఱికొందఱు యతయః = జయింపబడిన యింద్రియములుకలవారు, అపరే = మఱికొందరు సంశితవ్రతాః = తీక్ష్ణముగాఁజేయఁబడిన నీమముకలవారు.

Some are the performers of the Sacrifice of wealth, of austerity, of Yoga of study and knowledge; Same desirous of Moksha, are of rigid vows.

—:0:—

Com. భాష్యం.

ద్రవ్యయజ్ఞాఇతి॥ ద్రవ్యయజాః తీర్థేషు ద్రవ్యవినియోగం యజ్ఞబుద్ధ్యా కుర్వంతియే తే ద్రవ్యయజ్ఞాః తపోయజ్ఞాః యేతపస్వినః తేతపోయజ్ఞాః యోగయజ్ఞాః ప్రాణాయామప్రత్యాహారాదిలక్షణో యోగో యజ్ఞో యేషాం తే యోగయజ్ఞాః తథాపరే స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ స్వాధ్యాయో యథావిధి ఋగాద్యభ్యాసో యజ్ఞో యేషాం తేస్వాధ్యాయయజ్ఞాః జ్ఞానయజ్ఞాః జ్ఞానం శాస్త్రార్థపరిజ్ఞానం యజ్ఞోయేషాంతే జ్ఞానయజ్ఞాశ్చ యతయో యతనశీలాః సంశితవ్రతాః సమ్యక్ శితాని తనూకృతాని తీక్ష్ణీకృతాని వ్రతాని యేషాం తే సంశితవ్రతాః॥

Some are the sacrificers of wealth in the sense that they spend money at holy bathing places, regarding it to be a sacrifice. Some perform Yajna in the shape of observing austerities. Some

are the performers of Yoga which consists of such practices as Pranayama, Prathyahara. Some are the sacrificers of Swadhyaya which consists of the reading of the Vedas, Rick &c., according to the sastric rules; some are the sacreficers by reason the acquisition of knowledge of the sastras; some men are of rigid vows who are desirous of attaining Moksha.

——::O::——

తాత్పర్యము.

కొందరు పుణ్యతీర్థాదులయందు ద్రవ్యాదుల నిచ్చుటయనియెడు యజ్ఞము కలవారు మరికొందరు కృచ్ఛ్రచాంద్రాయణములు మొదలుగాగలవారు మరికొందరు ప్రాణాయామాదులే స్వరూపముగాగల యోగమే యజ్ఞముగాగలవారు మరికొందరు ఋగ్వేదము మొదలుగాగల వేదములను చదువుటయు వాటియర్థమును తెలిసికొనుట యనునదియే యజ్ఞముగాగలవారు మరికొందరు మోక్షేచ్ఛకలవారై తీక్ష్ణవ్రతములుకలవారు.

Notes.

ఈశ్లోకముచేత కృష్ణుడు ఆరుయజ్ఞములను చెప్పుచున్నాడు.

యోగయజ్ఞాః :— the word యోగ may be interpreted in two ways యోగ is చిత్తవృత్తినిరోధలక్షణసమాధిః; or ప్రాణాయామప్రత్యాహారాదిలక్షణః: by the word ఆది యమనియమాసనధ్యానధారణాసమాధయః are included; the characteristic of వ్రతం is " తీక్ష్ణకరణమతిదృఢత్వం "

అపానేజుహ్వతిప్రాణం ప్రాణేపానంతథాపరే ।
ప్రాణాపానగతీరుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ।
అపరేనియతాహారాః ప్రాణాన్ప్రాణేషుజుహ్వతి ॥ 29

——:O:——

టీక.

అపరే = మఱికొందఱు, ప్రాణాయామపరాయణాః = ప్రాణాయామమునందు ఆసక్తికలవారై, ప్రాణాపానగతీః = ప్రాణాపానవాయువులయొక్క గతులను రుద్ధ్వా = అడ్డుపరచి, (కుంభకమునుచేసి) అపానే = అపానవాయువ్యాపారమునందు, ప్రాణమ్ = ప్రాణవాయువ్యాపారమును (పూరకమును) తథా — ఆప్రకారముగానే ప్రాణే = ప్రాణవాయువ్యాపార

మునందు అపానమ్ = అపానవాయువ్యాపారమును, (రేచకమును) జుహ్వతి = హోమము ను చేయుచున్నారు, అపరే = మరికొందరు, నియతాహారస్సన్తః = పరిమితమయిన యాహా రమును భుజించువారగుచు. ప్రాణాన్ = ప్రాణవాయుభేదములను ప్రాణేషు = ప్రాణవాయు భేదములయందు, జుహ్వతి = హోమమునుచేయుచున్నారు.

Some others who are devoutly engaged in Pranayama sacrifice pour Prana in Apana and Apana in Prana, restraining the motion of Prana and Apana.

——::0::——

Com. భాష్యం.

కించ ॥ అపాన ఇతి ॥ అపానే అపానవృత్తౌ జుహ్వతి ప్రక్షిపంతి ప్రాణం ప్రాణవృత్తిం పూరకాఖ్యం ప్రాణాయామం కుర్వతీత్యర్థః ప్రాణేపానంతథా పరే జుహ్వతి రేచకాఖ్యం ప్రాణాయామంకుర్వంతీత్యర్థః ప్రాణాపానగతీరుద్ధ్వా ముఖనాసికాభ్యాం నాయోర్నిర్గమనం ప్రాణస్యగతిః తద్విపర్యయేణాధో గమనం అపానస్యగతిః తేప్రాణాపానగతీ రుద్ధ్వానిరుధ్య ప్రాణాయామపరాయణాః ప్రాణాయామతత్పరాః కుంభకాఖ్యం ప్రాణాయామం కుర్వంతీత్యర్థః ॥

Others sacrifice the fnnction of Prana in that of Apana *i. e.*, they practise the Pranayamam known as Puraka; some others practise the Pranayamam known as Rechaka. The path of the Prana is the owtward passage through nostrils and the mouth and that of Apana is the inward passage of the air in the opposite direction; some others practise the Pranayama m known as కుంభకం.

-::0::-

తాత్పర్యము.

ఈశ్లోకముచేత కృష్ణుడు ప్రాణాయామనునియెడు యజ్ఞములను చెప్పు చునాడు కొందరు ప్రాణాయామమునందు ఆసక్తికలవారై పూరకమను పేరు గల ప్రాణాయామమును చేయుచున్నారు మరికొందరు రేచకమను ప్రాణాయా మమును చేయుచున్నారు మరికొందరు కుంభకమను ప్రాణాయామమును చేయు చున్నారు ప్రాణవాయువుయొక్క గమనము ముఖనాసికమూలముగా లోపలికి పోవుట అపానవాయువుయొక్క గమనము ముఖనాసికలనుండి వాయువు అధో ముఖకముగాపోవుట

Notes.

In this verse the Yajna known as ప్రాణాయామ is referred to.

ప్రాణాయామ :— ప్రాణ is the out-going breath ఉచ్ఛ్వాసము; అపాన is the in-going breath నిశ్వాసము; ప్రాణాపానగతీ = శ్వాసప్రశ్వాసౌ; ప్రాణాయామ is the general name for respiratory process; It is three fold. తనకు శక్తికి దగినట్లు వాయువునుపూరించుట పూరక ప్రాణాయామము, తనకుశక్తికి తగినట్లు లోపలనుండి వాయువును బయలునకు బంపుట రేచకప్రాణాయామమనబడును. పూరక ప్రాణాయామము చేసిన పిమ్మట చేయబడు ఉచ్ఛ్వాస నిశ్వాస నిరోధను అంతః కుంభకమనియు, రేచకముచేసిన పిమ్మట చేయబడు ఉచ్ఛ్వాసనిశ్వాసనిరోధము బహిఃకుంభకమనియును పిలువబడును.

అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ॥

Others, being abstemious in food pour as offering life-breaths in life-breaths,

———:0:———

Com. భాష్యం.

కించ॥ అపరే నియతాహారాః నియతః పరిమితః ఆహారో యేషాం తే నియతాహారాస్సంతః ప్రాణాన్ వాయుభేదాన్ ప్రాణేష్వేవ జుహ్వతి యస్యయస్య వాయోర్జయః క్రియతే ఇతరాన్ వాయుభేదాన్ తస్మింస్తస్మిన్ జుహ్వతి తే తత్రతత్ర ప్రవిష్టా ఇవ భవంతి ॥

నియత=limited. They sacrifice life-breaths in life-breaths *i. e*, they pour uncontrolled life-breaths into the controlled ones *i. e.*, the uncontrolled life-breath enters into the controlled life-breath and becomes, as it were, merged in it.

సర్వేప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ।
యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మసనాతనం ॥ 30

——::0::——

టీక.

యజ్ఞవిదః = (ఇప్పుడుచెప్పబడిన) యజ్ఞములను తెలిసికొనిన, ఏతే = ఈ, సర్వేపి= అందరును, యజ్ఞక్షపితకల్మషాః = (ఇప్పుడుచెప్పబడిన) యజ్ఞములచేత నాశముచేయబడిన

పాపముకలవారై, యజ్ఞశిష్టామృతభుజః = (ఇప్పుడుచెప్పబడిన) యజ్ఞములనుచేయగా మిగిలిన కాలమునందు అమృతమనియెడు శాస్త్రోక్తాన్నమును, (హోమము, వైశ్వదేవము, బలిహరణము, స్వామినివేదనము, అతిథిపూజ అనువానిని చేసినపిమ్మటియన్నమును) భుజించినవారు (అగుచు) సనాతనం = నిత్యమైన, బ్రహ్మ = బ్రహ్మమును, యాంతి = పొందుచున్నారు.

All these knowers of sacrifices, with their sins destroyed by the performance of the Yagnas, eating Amritha, the remnant of Yagna, attain the Eternal Brahma.

——::0::——

Com. భాష్యం.

సర్వేప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః యజ్ఞైర్యథోక్తైః క్షపితః నాశితః కల్మషో యేషాం తే యజ్ఞక్షపితకల్మషాః ॥ ఏవం యథోక్తాన్ యజ్ఞాన్ నిర్వర్త్య యజ్ఞశిష్టామృతభుజో యజ్ఞానాం శిష్టం యజ్ఞశిష్టం యజ్ఞశిష్టంచ తదమృతంచ యజ్ఞశిష్టామృతం తత్ భుంజంతఇతి యజ్ఞశిష్టామృతభుజః యథోక్తాన్ యజ్ఞాన్ కృత్వా తచ్ఛిష్టేన కాలేన యథా విధిచోదితం అన్నమమృతాఖ్యం భుంజతఇతి యజ్ఞశిష్టామృతభుజః యాంతి గచ్ఛంతి బ్రహ్మ సనాతనం చిరంతనం ముముక్షవశ్చేత్ కాలవ్యతిక్రమాపేక్షయేతి సామర్థ్యాద్గమ్యతే ॥

The knowers of sacrifices having had their sins destroyed by the sacrifices, go to the Eternal, having eaten the remnant of the sacrifice, known as Amritham, at proper time, according to the sastraic injunctions, after performing the aforesaid sacrifices. If the performers of the sacrifices desire Moksha, it is to be inferred from the use of the word (యాంతి) that they go to Brahma in course of time.

——::0::——

తాత్పర్యము.

ఈశ్లోకముచేత యజ్ఞములను కృష్ణుడు ఉపసంహరించుచున్నాడు. ఇప్పుడుచెప్పబడిన యజ్ఞములను తెలిసికొని అనుష్ఠించువారు పాపరహితులగుదురు. వారు యజ్ఞశిష్టమగు అమృతమను పేరుగల అన్నమును భుజించుచు నిత్యమైన బ్రహ్మమును పొందుచున్నారు. ఈయజ్ఞవేత్తలు మోక్షమునందిచ్ఛకలవారైరేని చిత్తశుద్ధిద్వారా మోక్షమును పొందుదురు.

Notes.

The use of the word సత్తమ denotes the close of the subject of sacrifices.

అమృతం :— The residue of a sacrifice *i. e.*, the remnant of the food offered to the god in a sacrifice. It is called Amritha, (ambrosia) as possessing the quality of securing immortality; విఘసం is the residue of the food in general. "అమృతం విఘసంచైవయజ్ఞభోజనశేషయోః"

శిష్ట= residue:

యాంతి :— How can the performers of sacrifices attain బ్రహ్మ (Moksha)? If they desire Moksha they attain Moksha *in course of time*, having first obtained the satwic purity of the mind, through karma: the word యాంతి=go, indicates this.

బ్రహ్మ=మోక్షం.

నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥ 31

టీక.

అయజ్ఞస్య = (ఇప్పుడుచెప్పబడిన) యజ్ఞములలో నొకయజ్ఞమును లేనివానికి, అయమ్ = ఈ, లోకః = మానవలోకము, నాస్తి = లేదు, హేకురుసత్తమ = కురువంశపురాజులలో నుత్తముడవైన యోయర్జునా! అన్యః = (ఈలోకముకంటె) వేఱయిన, లోకః = పుణ్యలోకము, కుతః = ఎట్లు.

This world of men is not for the non-sacrificer. How can the other world, O best of the Kurus?

---:o:---

Com. భాష్యం

నాయం లోకస్సర్వప్రాణిసాధారణోఽప్యస్తి యథోక్తానాం యజ్ఞానాం ఏకోఽపి యజ్ఞో యస్య నాస్తి సః అయజ్ఞః తస్యాయజ్ఞస్య కుతోఽన్యో విశిష్టసాధనసాధ్యః హేకురుసత్తమ ॥

This world of men which is common to all beings is not for one who has not performed any of the sacrifices. How can the other world which is obtainable by special means be for him, O best of the kurus.

తాత్పర్యము.

సర్వజనసాధారణమైన స్వల్పసుఖస్థానమైన యీమనుష్యలోకమే పది రెండుయజ్ఞములలో నొకదానినైనను చేయనివానికి లేకపోవుచుండగా అసాధారమైన పుణ్యలోకమెట్లులభించును.

Notes.

The happier worlds can be obtained by the performance of a *superior karma.*

కురుసత్తమ :— ఇప్పుడుచెప్పబడిన యజ్ఞములయందు అర్జునునకు చిత్తసమాధానము అనాయాసముగాకుదురునని తెలియుటకు కురుసత్తమఅనిప్రయోగింపబడినది. "యథోక్తైర్యజ్ఞైర్బుద్ధిసమాధానంకురుకులప్రధానస్య అర్జునస్య అనాయాసలభ్యమితి వక్తుంకురుసత్తమేత్యుక్తం"

ఏవం బహువిధాయజ్ఞా వితతా బ్రహ్మణోముఖే ।
కర్మజాన్విద్ధి తాన్సర్వా నేవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥ 32

——::0::——

టీక.

ఏవం = ఈవిధముగా, బహువిధాః = అనేకవిధములయిన, యజ్ఞాః = యజ్ఞములు, బ్రహ్మణః = వేదముయొక్క, ముఖే = ద్వారమునందు, వితతాః = విస్తరించిచెప్పబడినవి. సర్వాన్ = సమస్తములయిన, తాన్ = ఆయజ్ఞములను, కర్మజాన్ = (మనోవాక్కాయములయొక్క) కర్మములవలనబుట్టినవానిగా, విద్ధి = తెలియుము. ఏవమ్ = ఈవిధముగా, (యజ్ఞముమొదలుగాగల కర్మములు ఆత్మసంబంధములు కావనియును, మనోవాక్కాయములయొక్క వ్యాపారములనియును) జ్ఞాత్వా = తెలిసికొని, మోక్ష్యసే = సంసారమునుండి విడువబడగలవు.

The several sacrifices are thus fully set out at the mouth of Brahma (the vedas). Know that all these are born of karma. Having known this thou shalt be released

——::0::——

Com. భాష్యం.

ఏవమితి॥ ఏవం యథోక్తాః బహువిధాః బహుప్రకారాః యజ్ఞాః వితతాః విస్తీర్ణాః బ్రహ్మణః వేదస్యముఖే ద్వారే వేదద్వారేణావగమ్యమానా బ్రహ్మ

ణో ముఖే వితతా ఉచ్యంతే తద్యథా వాచిహి ప్రాణం జుహుమ ఇత్యాదయః కర్మజాన్ కాయిక వాచిక మానసకర్మోద్భవాన్ విద్ధి తాన్ సర్వాన్ అనాత్మజ్ఞాన్ నిర్వ్యాపారోహ్యాత్మా అతఏవం జ్ఞాత్వా విమోక్ష్యసే అశుభాత్ నమద్వ్యాపారా ఏతే నిర్వ్యాపారోహ్యహముదాసీన ఇత్యేవం జ్ఞాత్వా అస్మాత్సమ్యగ్దర్శనాత్ విమోక్ష్యసే అశుభాత్సంసారబంధనాదిత్యర్థః ॥

All the aforesaid various sacrifices have been fully described at the mouth of the Brahma, the Vedas. *i. e.*, these are understood through the Vedas from such passages as "We sacrifice Prana in speech &c." Know that the various sacrifices are born of karma *i. e.*, of body, mind and speech. They are not of the self as self is actionless. Knowing thus you will be liberated. If you know that these sacrifices are not my actions, as I am actionless, you will attain the final release from the bondage of samsara, by virtue of that realisation.

——::o::——

తాత్పర్యము.

పైనచెప్పబడినయజ్ఞములు వేదప్రమాణముకలవియని కృష్ణుడీశ్లోకముచేత చెప్పుచున్నాడు. " వాక్కునందు ప్రాణమును హోమముచేయుము " అనుశ్రుతినిబట్టి ఆత్మ వ్యాపారశూన్యుడగుటచేత ఈయజ్ఞములన్నియు ఆత్మవ్యాపారములుకావనియు మనోవాక్కాయకర్మములనియును తెలియవలెను. కావున నన్ను నిర్వ్యాపారుడననియును ఉదాసీనుడననియును యజ్ఞములు మనోవాక్కాయకర్మజములనియును తెలిసికొనుటవలన నీవు సంసారబంధమునుండి విడువబడుదువు.

Notes.

కర్మజాన్విద్ధి :— The several sacrifices are said to be born of karma. It has been said in Ad. 4 v. 30 that the performers of sacrifices attain Moksha (యాంతి బ్రహ్మ.) It may therefore be thought that sacrifices are the *direct* means of Moksha and that knowledge which is very hard to attain may be dispensed with. To ward off such impression it is said that the sacrifices are ***born of karma*** which can only be indirect and mediate means of Moksha through satwic purity and that the knowledge of self is the only direct means.

శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాజ్జ్ఞానయజ్ఞః పరంతప ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥ 33

—:0:—

టీక.

హే పరంతప = ఓ అర్జునుడా! ద్రవ్యమయాత్ = ద్రవ్యసాధన సాధ్యమైన, యజ్ఞాత్ = యజ్ఞముకంటె, జ్ఞానయజ్ఞః = జ్ఞానమనియెడుయజ్ఞము, శ్రేయాన్ = మిగులశ్రేష్ఠమైనది, హే పార్థ = ఓ అర్జునుడా! సర్వం = సమస్తమైన, కర్మ = కర్మము, అఖిలం = నిరవశేషముగా, జ్ఞానే = జ్ఞానమునందు, పరిసమాప్యతే = సమాప్తినిపొందింపబడుచున్నది.

O Tormentor of foes! Superior is the knowledge-sacrifice to the sacrifice with objects. (For) All karma, O Pardha, ends in knowledge.

-::0::-

Com. భాష్యం.

బ్రహ్మార్పణమిత్యాదిశ్లోకేన సమ్యగ్దర్శనస్య యజ్ఞత్వం సంపాదితం యజ్ఞాశ్చానేకే ఉపదిష్టాః తైస్సిద్ధపురుషార్థప్రయోజనైః జ్ఞానం స్తూయతే॥ కథం శ్రేయానితి॥ శ్రేయాన్ ద్రవ్యమయాత్ ద్రవ్యసాధనసాధ్యాత్ యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప ద్రవ్యమయో హి యజ్ఞః ఫలస్యారంభకః జ్ఞానయజ్ఞో నఫలస్యారంభకః అతః శ్రేయాన్ ప్రశస్యతరః కథం యతస్సర్వం కర్మ సమస్తమఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్య మోక్షసాధనే అంతర్భవతీత్యర్థః యథాకృతాయ విజితాయాధరేయాః సంయన్త్యేవమేనం సర్వం తదభిసమేతి యత్కించిత్ ప్రజాస్సాధు కుర్వంతి యస్తద్వేద యత్సవేదేతి శ్రుతేః ॥

In the verse బ్రహ్మార్పణం &c. knowledge has been represented as a sacrifice. Then various kinds of sacrifices were taught. In the verse శ్రేయాన్ the knowledge of self is extolled as superior to the other sacrifices which are the means of achieving the various objects of man. ద్రవ్యమయాత్ means sacrifices performable with the aid of objects. The knowledge-sacrifice is not productive of any material result, whereas the sacrifice with objects produces its appropriate result; therefore the knowledge-sacrifice is superior. For, the karma of all kinds becomes merged in knowledge which

is a means to Moksha and stands in the place of the place covered with water all over. A Sruti declares "just as the lower castes in the game of the dice belong to one who has won with the Krita-caste, so does belong to him whatever good people do. Any other man who knows what he knew is thus spoken of by me"

———:0:———

తాత్పర్యము.

బ్రహ్మార్పణం... అను శ్లోకము చేత ఆత్మజ్ఞానము యజ్ఞమని చెప్పి తరువాత శ్లోకములయందు అనేకవిధములగు యజ్ఞములను చెప్పి అనేక పురుషార్థ సాధనములగు ద్రవ్యయజ్ఞములకంటె ఆత్మజ్ఞానయజ్ఞము శ్రేష్ఠమైనదని ఈశ్లోకముచేత చెప్పుచున్నాడు. ఏలననగా సకలకర్మము జ్ఞానమునందు పరిసమాప్తి అగుచున్నది అనగా జ్ఞానము కలిగిన సర్వకర్మఫలము కలిగినట్లే. ఇందుకు ప్రమాణము శ్రుతి॥ బృహదారణ్యమందు "నాలుగు అంకములు కల కృతమనబడు పాచిక యొక్క భాగమందు మూడు, రెండు, ఒకటి అను అంకములుగల పాచిక భాగములు అంతర్భావమును పొందినట్లు ప్రజలధర్మములు ఈ రైక్వునిధర్మమునందు అంతర్భావమును పొందును" అని చెప్పబడినది.

Notes.

Three reasons are given to show the superiority of wisdom-sacrifice over the sacrifices with objects. The knowledge-sacrifice cannot be made with *material* objects, whereas other sacrifices can be performed with *material* objects; hence the word ద్రవ్య is used.

2. The sacrifices with objects produce results of wordly prosperity; Moksha which is attainable by knowledge-sacrifice is not a *product*. It is not an effect, it is an ever *existing* thing.

3. As all karma culminates in the knowledge of self, knowledge-sacrifice comprehends the results of other sacrifices, just as the various purposes of drinking, bathing &c., of small reservoirs of limited water are served and as such comprehended by a place covered all over by water and just as all rivers become merged wholly in the sea. The meaning of the sruti is— In the game of dice the winner of the caste numbered, four, called Krita,

is said to be the winner also of the lower castes numbered 'one', 'two', 'three', called Treta, Dvapara, and Kali, as these latter are included in the former.

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః ॥ 34

టీక.

తత్త్వదర్శినః = తత్త్వవేత్తలు, (అయిన) జ్ఞానినః = జ్ఞానులు, తే = నీకొరకు, యత్ = ఏజ్ఞానమును, ఉపదేక్ష్యంతి = ఉపదేశింపగలరో, తత్ = ఆజ్ఞానమును, ప్రణిపాతేన = సాష్టాంగనమస్కారముచేతను, పరిప్రశ్నేన = విమర్శించియడుగుటచేతను, సేవయా = గురుశుశ్రూషచేతను, విద్ధి = తెలిసికొనుము.

Learn this by prostration, by questioning, and service. Men of knowledge who have realised the self will teach thee the knowledge.

-::0::-

Com. భాష్యం.

తదేతద్విశిష్టం జ్ఞానం తర్హి కేన ప్రాప్యత ఇత్యుచ్యతే॥ తదితి॥ తద్విద్ధి విజానీహి యేనవిధినా ప్రాప్యత ఇతి ఆచార్యానభిగమ్య ప్రణిపాతేన ప్రకర్షేణ నీచైః పతనం ప్రణిపాతః దీర్ఘనమస్కారః తేన కథం బంధః కథం మోక్షః కా విద్యా కావిద్యేతి పరిప్రశ్నేన సేవయా గురుశుశ్రూషయా ఇత్యేవమాదినా ప్రశ్రయేణావర్జితా ఆచార్యా ఉపదేక్ష్యంతి కథయిష్యంతి తే జ్ఞానం యథోక్తవిశేషణం జ్ఞానినో జ్ఞానవంతోఽపి కేచిద్యథావత్తత్త్వదర్శినః తత్త్వదర్శనశీలా అపరే నభవంత్యో విశినష్టి తత్త్వదర్శిన ఇతి॥ యే సమ్యగ్ దర్శనస్తైరుపదిష్టం జ్ఞానం కార్యక్షమం భవతి నేతరదితి భగవతో మతం ॥

By what means is this special knowledge to be attained? Know by what manner the knowledge can be obtained from a teacher; having duly approached him learn this knowledge by falling at his feet, by humbly asking him proper questions as to how the bondage is caused, how liberation is attained, what knowledge is and what ignorance is, and also by doing him service.

The teachers who possess the knowledge of the self and have realised the self, being won over by the respect and humbleness shown by you, will teach you the knowledge described above; some though possessing knowledge may not realise the self and some know and realise the self. Hence the expression "the knowers of truth" is used. The intention of the Lord is that the knowledge taught only by those who *have realised* the self is capable of producing effect.

——::0::——

తాత్పర్యము.

పైనచెప్పబడిన జ్ఞానమును పొందుటకు సాధనములను కృష్ణుడు ఈశ్లోకముచేత చెప్పుచున్నాడు. భక్తిశ్రద్ధలతో గురువునొద్దకుబోయి సాష్టాంగనమస్కారముచేతను, సంసారబాధననునేది, మోక్షమెట్లుకలుగును, విద్యయననేది, అవిద్యయననేది అనునట్టి ప్రశ్నములచేతను, గురుశుశ్రూషచేతను, తెలిసికొనుము. నీవినయముచేత సంతుష్టాంతరంగులై తత్వవేత్తలయిన జ్ఞానులు నీకు జ్ఞానమును బోధింతురు. కొందరు శాస్త్రజ్ఞానము కలవారైనను అపరోక్షజ్ఞానులు కాకపోవచ్చును. మరికొందరు అపరోక్షానుభవముగల జ్ఞానులగుదురు. గనుక శ్రీకృష్ణుని అభిప్రాయము సాక్షాత్ జ్ఞానముకలవారే ఉపదేశమును చేయగలరని.

Notes.

Three ways of acquiring the knowledge of the self have been suggested by the Lord.

జ్ఞానినః :— Two words జ్ఞానినః and తత్వదర్శినః are used. There is no fault of repetition here. For జ్ఞానినః means men who possess mere knowledge. They are not fit to be teachers; they must have realised the self as well to be teachers. The meaning of the Lord is a student can learn the knowledge of the self only from preceptors who have realised the self and not from men possessing mere book knowledge.

జ్ఞానినః=శాస్త్రజ్ఞానినః, తత్వదర్శినః=అపరోక్షానుభవ సంపన్నాః.

There is a precept which runs as "బహుభ్యశ్శ్రోతవ్యం బహుధాచేతి" (one should learn from many and in many ways). It is not in

accordance with this derection that the plural form జ్ఞానినః is used in the verse. The plural form is used to show that much respect must be shown by the student to his Guroo. Konwledge springs in the student by the instruction of even one Acharya who has realised the salf

ప్రశ్నయః :— "భక్తిశ్రద్ధాపూర్వకో నిరతిశయోఽవనతి విశేషః"

యజ్జ్ఞాత్వా నపునర్మోహ మేవం యాస్యసి పాండవ।
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥ 35

—:0:—

టీక.

హేపాండవ = ఓఅర్జునుడా! యత్ = ఏజ్ఞానమును, జ్ఞాత్వా = తెలిసికొని, పునః = మరల, ఏవం = ఈవిధముగా, మోహం = మోహమును, నయాస్యసి = పొందవో, యేన = ఏజ్ఞానముచేత, అశేషేణ = నిశ్శేషముగా, భూతాని = భూతములను, ఆత్మని = నీయందే, ద్రక్ష్యసి = చూడగలవో, అథో = పిమ్మట, మయి = బ్రహ్మస్వరూపుడనైన నాయందు, ద్రక్ష్యసి = చూడగలవో, (తత్ = అటువంటిజ్ఞానమును, విద్ధి = తెలిసికొనుము.)

(Know that knowledge) by the possession of which thou shalt not fall again into this foolish mistake, and by which thou wilt realise all beings in thy Atma and then in Me, O Pandava !

—:0:—

Com. భాష్యం

తథాచసతీదమపి సమర్థం వచనం ॥ యదితి॥ యత్ జ్ఞాత్వా యత్ జ్ఞానం త్వైరుపదిష్టమధిగమ్య పునర్భూయః మోహమేవం యథేదానీం మోహంగతోఽసి పునరేవం నయాస్యసి హేపాండవ! కించ యేన జ్ఞానేన భూతాన్యశేషేణ బ్రహ్మాదీని స్తంబపర్యంతాని ద్రక్ష్యసి సాక్షాదాత్మని మత్ సంస్థాని ఇమానీతి అథోఽపిమయి వాసుదేవే పరమేశ్వరేచేమానీతి క్షేత్రజ్ఞేశ్వరైకత్వం సర్వోపనిషత్ప్రసిద్ధం ద్రక్ష్యసీత్యర్థః ॥

If it be so this statement will hold good. Having received the knowledge imparted by the Acharyas, you will not again fall into the error you fell in, O Pandava ! Moreover by this knowledge you will see and directly realise all beings from Brahma

down to grass in your individual self as "these beings abide in me" and then immediately see that "All these exist in me, the Vasudeva, the Paramathma". The sense of it is that you will realise the oneness of the individual self with Isvára, a thing, admittedly taught by all the Upanishads.

——::0::——

తాత్పర్యము.

సద్గురువుచేత ఉపదేశింపబడిన జ్ఞానము మోక్షమును కలుగజేయుటకుతగినది అగునని చెప్పబడినది. ఈశ్లోకముచేత అట్టిజ్ఞానఫలము చెప్పబడుచున్నది. అట్టిజ్ఞానమువలన పుత్రమిత్రాదిరూపమగు మోహమునశించును. అందుపైన బ్రహ్మాది స్తంబపర్యంతములయిన సకలభూతములును సాక్షాత్తుగా ప్రత్యగాత్మయందు చూడబడును అటుపిమ్మట పరమేశ్వరుడు అయినవాసుదేవునియందు సకలభూతములు చూడబడును అనగా సద్గురూపదేశమువలన నేను నీవు అను అవివేకరూపమగుభేదము పోవును ఆఅజ్ఞానముపోగానే సకలభూతములకు తనకుభేదము లేదనుజ్ఞానము కలుగును అనంతరము తనకును ఈశ్వరునకును భేదములేదనియెడు జ్ఞానముకలుగును అనగా తుదకు జీవేశ్వరైకత్వజ్ఞానము కలుగును ఇట్టిజ్ఞానమే సర్వోపనిషత్తులయందును చెప్పబడినది

Notes.

The effects of knowledge are shown here; 1st the knowledge imparted by the seers annihilates the ignorant notions of duality as you, I, this and that; then he realises the identity of his individual self with that of all beings and with Isvara and ultimately he realises the identity of Jiva with Isvara and attains the state of Moksha. The two Srutis will then be realised "ఆత్మైవేదం సర్వం" "తత్వమసి".

అపిచేదసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥ 36

టీక.

సర్వేభ్యః = సమస్తమైన, పాపేభ్యః = పాపమును చేసిన వారలకంటె, పాపకృత్తమః = అధిక.పాపాత్ముడవు, అపిచేదసి = అయితివేని, త్వం = నీవు, జ్ఞానప్లవేనైవ = జ్ఞానమనియెడు తెప్పచేతనే, సర్వం = సమస్తమయిన, వృజినం = పాపసముద్రమును, సంతరిష్యసి = లెస్సగాదాటగలవు.

Even if thou shouldst be the most inveterate of all sinners thou shalt easily cross all sin with the raft of knowledge.

———::0::———

Com. భాష్యం.

కించైతస్య జ్ఞానస్య మాహాత్మ్యం అపీతి॥ అపిచేదసి పాపేభ్యః పాపకృద్భ్యః సర్వేభ్యోఽతిశయేన పాపకృత్ పాపకృత్తమః సర్వం జ్ఞానప్లవేనైవ జ్ఞానమేవప్లవం కృత్వా వృజినం వృజినార్ణవం పాపం సంతరిష్యసి॥ ధర్మోఽపీహ ముముక్షోః పాపముచ్యతే॥

The greatness of the knowledge of self is extolled in the verse "అపిచేద". Even if thou art the most sinful of all sinners thou shalt cross the ocean of sin having made knowledge a raft to cross. In the view of one desirous *of Moksha* even Dharma is said to be a sin.

———::0::———

తాత్పర్యము.

జ్ఞానమాహాత్మ్యము మరియొకవిధముగా చెప్పబడుచున్నది నీవు అందరిపాపులకంటె అధికపాపాత్ముడవైనను సర్వపాపక్షయకారియగు జ్ఞానమువలన పాపసముద్రమును దాటగలవు. మోక్షేచ్ఛకలవానికి పుణ్యకర్మముకూడ మోక్షప్రతిబంధకమగుటవలన పాపమని చెప్పబడినది.

Notes.

Arjuna is not a sinner but to show the excellence of knowledge, krishna says even if thou shouldst be the most sinful man.

సర్వం :— Virtuous actions can only secure better worlds. But they are as much an impediment to liberation as bad actions: for, karma can never be the direct means of Moksha; as good deeds also are impediment to Moksha they are named sin. Hence the word సర్వం refers to good and bad karma.

అపి :— This word means granting that
సంతరిష్యసి :— సమ్యక్ = అనాయాసేన.

This verse may be an answer to the question "How I (Arjuna) may be freed from the sin of killing many of my relatives".

యథైధాంసి సమిద్ధోగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా॥ 37

—::o::

టీక.

హే అర్జున = ఓఅర్జునుడా! సమిద్ధః = లెస్సగాప్రజ్వలింపజేయబడిన, అగ్నిః=అగ్నిహోత్రుడు, ఏధాంసి = కట్టెలను, యథా = ఏప్రకారముగా, భస్మాత్ = భస్మముగా, కురుతే = చేయుచున్నాడో, తథా = ఆప్రకారముగా, జ్ఞానాగ్నిః = జ్ఞానమనియెడు నగ్ని, సర్వకర్మాణి = సమస్తకర్మములను, భస్మసాత్కురుతే = భస్మమునుగా చేయుచున్నది.

Just as a blazing fire reduces fuel to ashes, O Arjuna! so does the fire of knowledge reduce all karma to ashes.

—::o::—

Com. భాష్యం.

జ్ఞానం కథం నాశయతి పాపమితి దృష్టాంత ఉచ్యతే॥ యథేతి॥ యథా ఏధాంసి కాష్ఠాని సమిద్ధః సమ్యగిద్ధః దీప్తః అగ్నిః భస్మసాత్ భస్మీభావం కురుతే హేఅర్జున జ్ఞానమేవాగ్నిర్జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా నిర్బీజం కరోతీత్యర్థః। నహి సాక్షాదేవ జ్ఞానాగ్నిః కర్మాణీంధనవత్ భస్మీకర్తుం శక్నోతి। తస్మాత్సమ్యగ్దర్శనం సర్వకర్మణాం నిర్బీజత్వకారణ మిత్యభిప్రాయః। సామర్థ్యాదేన కర్మణా శరీరమారబ్ధం తత్ప్రవృత్తఫలత్వాదుపభోగేనైవ క్షీయతే తస్య తావదేవం చిరం యావన్నవిమోక్ష్యేథ సంపత్స్యఇతిశ్రుతేః। అతో యాన్య ప్రవృత్తఫలాని జ్ఞానోత్పత్తేః ప్రాక్కృతాని జ్ఞానసహభావీని చాతీతానేకజన్మకృతానిచ తాన్యేవ సర్వాణి కర్మాణి భస్మసాత్కురుతే॥

An illustration is given to show how sin is destroyed by knowledge.

Just as a well-blazing fire reduces fuel to ashes so does the fire of knowledge reduce to ashes all actions *i. e.*, renders them

seedless. In fact the fire of knowledge cannot literally reduce karma to ashes in the sense in which fire can reduce fuel to ashes; therefore The sense is that knowledge is the cause of rendering all actions ineffectual. But the karma which is the cause of the present embodiment is one which has already begun to fructify and can come to an end only by exhaustion due to enjoyment. Accordingly knowledge reduces to ashes along with the knowledge, before the dawn of knowledge such karma as has not yet begun to take effects, whether it is done in this birth or done in the many previous births.

—:0:—

తాత్పర్యము.

ఈశ్లోకములో జ్ఞానమెట్లు పాపమును నశింపచేసునో దృష్టాంతముచేత కృష్ణుడు చెప్పుచున్నాడు అగ్ని సాక్షాత్తుగా కట్రను భస్మముగాజేయగలదు ఆ రీతిగా జ్ఞానాగ్ని సర్వకర్మములను భస్మముగాజేయజాలదు. గనుక కర్మములను బీజరహితమైనవానినిగాజేయును. అనగా జ్ఞానప్రతిబంధకమగు కర్మము కారణమగు అజ్ఞానబీజమును తజ్జన్యమైన కర్తృత్వభ్రాంతిని నశింపజేయును. మరియును సర్వకర్మములను నశింపజేయుననగా ప్రారబ్ధముతప్ప మిగిలిన అన్నికర్మములను నశింపజేయును. ప్రారబ్ధకర్మము ఆరంభింపబడిన ఫలముకలది. దానిసామర్థ్యముచేతనే ప్రకృతోపాధి కలుగుచున్నది ప్రారబ్ధము దేహాంతముతో నశించును. అటుల కాదేని బ్రహ్మజ్ఞానము కలుగగానే దేహమునకు నాశనము కలుగవలసివచ్చును. కాబట్టి ప్రారబ్ధకర్మము తప్ప తక్కినకర్మములన్నియును అనగా ఈజన్మమునందే జ్ఞానోదయమునకు పూర్వముచేయబడినకర్మములు, జ్ఞానము కలిగియున్నకాలమునందుకూడ కర్తృత్వాభిమానము లేకుండగా ఫలాపేక్షరహితముగా జేయబడిన కర్మములు జన్మాంతరమందుచేయబడిన సంచితకర్మములు నశించును.

Notes.

సమిద్ధః:—Fire has the natural property of burning but it may lose its capacity when impeded by other things ; so to indicate fire free from impediments the word *well-kindled* fire is used : similarly

knowledge when impeded by ignorance cannot produce its effects. So knowledge free from impediments [illegible]ompared to well-kindled fire.

నిర్బీజం :— బీజరహితం. The seed of karma is ignorance and its effects egoism and notion of agency. Knowledge of self destroys the seed of karma. The meaning of the expression "destroys karma" is the knowledge of the self destroys the seeds of karma which drops of itself when the seed is destroyed. Again if the seed is destroyed there will be no sprout. So wisdom is said to be the destroyer of karma.

కర్మ :— So long as one possesses the notion of dulity he does karma. The karma accumulates in each birth. The accumulated karma of the past lives is called సంచితం; to enjoy the effects of karma man is subject to births and deaths; that portion of the past karma which is the cause of the present body is called ప్రారబ్ధ *i.e.*, karma well-begun *i.e.*, karma which has begun to take effect. This ప్రారబ్ధ comes to an end when the body whis is the result of it comes to an end. So knowledge cannot destroy ప్రారబ్ధ; for even after one attains the knowledge of the self, he continues to live. Except ప్రారబ్ధ, karma past and present can be destroyed, just as a man *taking a meal* may refuse a prior or subsequent meal but not one he is taking. The meal which is being taken is something like ప్రారబ్ధ, as it has already begun to be taken.

నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి॥ 38

—:0:—

టీక.

ఇహ = ఈశరీరోద్యోగాదులలోపల, జ్ఞానేన = జ్ఞానముతో, సదృశం = సమానము, (అయిన) పవిత్రం = పావనమైనది, నవిద్యతేహి = లేదుగదా, తత్ = ఆజ్ఞానమును, యోగసంసిద్ధః = కర్మయోగముచేతను, సమాధియోగముచేతను, సిద్ధినిపొందినవాడు, కాలేన = చిరకాలముచేత, ఆత్మని = తనయందు, స్వయం = తానే, విందతి = పొందుచున్నాడు.

Here nothing indeed exists which equals the pure Yoga of knowledge. He who has perfectly qualified himself by Yoga, attains knowledge in himself in time by himself. 38.

Com. భాష్యం.

యతఏవమతః॥ నేతి॥ నహి జ్ఞానేనసదృశం తుల్యం పవిత్రం పావనం శుద్ధికరమిహవిద్యతే। తత్ జ్ఞానం స్వయమేవ యోగసంసిద్ధో యోగేన కర్మయోగేన సమాధియోగేనచ సంసిద్ధస్సంస్కృతః యోగ్యతామాపన్నస్సన్ కాలేన మహతా ఆత్మని విందతి లభతఇత్యర్థః॥

Here there exists no purifier which equals knowledge. The man desirous of Moksha, having fully purified and qualified himself by means of karma—yoga and samadhi--yoga, attains the knowledge in himfelf by himself.

---::o::---

తాత్పర్యః

పరిశుద్ధతనుకలుగజేయు అశ్వమేధాదికములచేత పరమపురుషార్థము కలుగుచుండగా కష్టసాధ్యమగు జ్ఞానముతో ప్రయోజనమేమని అర్జునుడు అనుకునేమోయని తలచి కృష్ణుడు సమాధానమును చెప్పుచున్నాడు. జ్ఞానమువలెపవిత్రతనుగలుగజేయునది తపోయోగాములలో నుదియొకటిలేదు. కర్మమగు తపోయోగాములచేత పవిత్రుడై జ్ఞానముపొందుటకు అర్హతనుపొంది మనుజుడు చిత్తశుద్ధిద్వారా కొంతకాలమునకు ఆత్మజ్ఞానమును స్వయముగా పొందగలడు.

Notes.

Tapas and sacrifices may destroy sin but not the seed of action; but knowledge of the self destroys the seed namely ignorance. So Tapas, sacrifices and other actions cannot equal knowledge in purifying effects. Tapas and other actions only qualify a man for the acquisition of the knowledge of the self through satwic purity.

ఇహ:— In the list of Yogas such as karma-yoga, Samadhi-yogas &c.,

---

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరస్సంయతేంద్రియః।
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి మచిరేణాధిగచ్ఛతి॥ 39

టీక.

శ్రద్ధావాన్ = (గురూపదిష్టవేదాంతవాక్యార్థములయందు) నమ్మకము కలవాడును, తత్పరః = (గురూపదిష్టవేదాంతవాక్యార్థానుష్ఠానమునందు) ఆసక్తికలవాడును, సంయతేంద్రియః = జయింపబడిన ఇంద్రియములు కలవాడును, (అయిన) వాడు, జ్ఞానం = ఆత్మజ్ఞానమును, లభతే = పొందుచున్నాడు. జ్ఞానం = ఆత్మజ్ఞానమును, లబ్ధ్వా = పొంది, పరాం = సర్వోత్తమమయిన, శాంతిం = శాంతిని, (మోక్షమును) అచిరేణ = శీఘ్రముగా, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

He who has faith, who is intent upon it, and who has controlled the senses, attains knowledge; and having gained knowledge he soon reaches the Supreme Peace. 39.

———::0::———

Com. భాష్యం.

యేనైకాంతేన జ్ఞానప్రాప్తిర్భవతి స ఉపాయ ఉపదిశ్యతే॥ శ్రద్ధావానితి॥ శ్రద్ధావాన్ శ్రద్ధాలుర్లభతే జ్ఞానం శ్రద్ధాలుత్వేపి భవతి కశ్చిన్మందప్రస్థానః అత ఆహ తత్పరః గురూపాసనాదావభియుక్తో జ్ఞానలబ్ధ్యుపాయే శ్రద్ధావాన్ తత్పరోప్యజితేంద్రియః స్యాదిత్యత ఆహ। సంయతేంద్రియః సంయతాని విషయేభ్యో నివర్తితాని యస్యేంద్రియాణి సః సంయతేంద్రియః య ఏవంభూతః శ్రద్ధావాన్ తత్పరస్సంయతేంద్రియశ్చ సోఽవశ్యం జ్ఞానం లభతే ప్రణిపాతాదిస్తు బాహ్యో నైకాంతికోపి భవతి మాయావిత్వాది సంభవాన్నతు తచ్ఛ్రద్ధావత్త్వాదావిత్యైకాంతో జ్ఞానం లబ్ధ్యుపాయః కింపునః జ్ఞానలాభాత్ స్యాదిత్యుచ్యతే। జ్ఞానం లబ్ధ్వా పరాం మోక్షాఖ్యాం శాంతిం ఉపరతిం అచిరేణ క్షిప్రమేవ అధిగచ్ఛతి సమ్యగ్దర్శనాత్ క్షిప్రం మోక్షో భవతీతి సర్వశాస్త్రన్యాయప్రసిద్ధః సునిశ్చితోఽర్థః అత్ర సంశయో నకర్తవ్యః॥

In this verse the most important means of obtaining knowledge are shown. A man who has faith attains knowledge; but it is not enough, he may be slow; so the word తత్పర is used to show that one must be intently devoted to the means of obtaining knowledge such as service to Guroos and listening to their teachings &c. A man of faith and devoted to the means of acquiring knowledge may not have conquest over the senses. Hence it is said that he

must also be సంయతేంద్రియః *i. e.,* he must withdraw his senses from the sensuous objects; thus the man of the above description *i. e.,* the man of faith, devotion and self-restraint will surely attain knowledge. The means such as prostration &c., are the external ones and are not so very important, as they may be exhibited under hypocrisy; it is not so with faith &c., as hypocrisy is impossible where faith exists. So faith &c, are the most important means of knowledge. It may be asked of what avail is the acquisition of knowledge. The answer is here given. Having obtained knowledge one immediately attains the highest Peace known as Moksha. It is a well-known truth taught by the Sastras and established by argumentation that from perfect knowledge Moksha *quickly* follows.

———::o::———

తాత్పర్యము.

కర్మయోగముచేతను, సమాధియోగముచేతను సిద్ధుడయినవానికి జ్ఞానము పుట్టుటకు ముఖ్యమయిన అంతరంగసాధనములను కృష్ణుడు తెలియజేయుచున్నాడు. శాస్త్రగురూపదిష్టవాక్యములయందు నమ్మకము శ్రద్ధయనబడును. గురువేదాంతవాక్యార్థమునందును, గురూపాసనాదికమందును ఆసక్తి లేనియెడల శ్రద్ధయొక్కటియే జ్ఞానసాధనము కానేరదు. గనుక తత్పరత్వము ఉపదేశింపబడినది. మరియును జితేంద్రియత్వము లేనియెడల శ్రద్ధా తాత్పర్యములు రెండును జ్ఞానమును పుట్టింపజాలవు. బహిర్ముఖునకు నిజమైన జ్ఞానము కలుగజాలదు. గనుక ఏపురుషునకు శ్రద్ధ తత్పరత్వము జితేంద్రియత్వము కలిగియుండునో వానికి అవశ్యముగా జ్ఞానోత్పత్తియగును. పూర్వమందు చెప్పబడిన నమస్కారాదికము బహిరంగమును, అముఖ్యమును అయినసాధనము. నమస్కారాదికమందు మోసముండవచ్చును. అనగా ప్రవర్తనము ఒకవిధముగాను, మనస్సంకల్పము మరియొకవిధముగాను ఉండవచ్చును. అయితే శ్రద్ధ, తత్పరత్వము, జితేంద్రియత్వము మాయావియందు సంభవింపజాలవు గనుక జ్ఞానోత్పత్తికి ముఖ్యకారణములగుచున్నవి. ఈశ్లోకములో జ్ఞానప్రాప్తివలన గలిగెడు ప్రయోజనము చెప్పబడుచున్నది. జ్ఞానమునుపొందినవెంటనే మోక్షమను పేరుగల పరమశాంతిని పైనచెప్పబడినయోగి పొందుచున్నాడు. జ్ఞానప్రాప్త్యనంతరము వెంటనే అభ్యాసప్రయ

త్యాదులు లేకనే మోక్షసిద్ధి అగుచున్నదని శాస్త్రముచేతను, తర్కముచేతను స్థాపింపబడినది "బ్రహ్మమును తెలిసికొని మృత్యువును అతిక్రమించుచున్నాడు. (మోక్షమును పొందుచున్నాడు); జ్ఞానముచేతనే మోక్షము." అని శ్రుతులు చెప్పుచున్నవి.

Notes.

శ్రద్ధావాన్ :—There is a sruti 'తత్త్వమసి'. The Guroo also teaches the same thing. The conviction of truth in the teachings of the Sastra and the instruction of the Guroo is శ్రద్ధా.

"శ్రుతివాక్యే గురువాక్యేచ సత్యత్వబుద్ధిః శ్రద్ధా". For a Mumukshu faith is absolutely necessary. "ముముక్షోరవశ్యం శ్రద్ధాత్వేన భవితవ్యం తద భావేన కించిద స్తి"

అభియుక్తః=నిష్ఠావాన్=devoutly engaged.

గురూపాసనాది :—ఉపాసనా is attendance on and service to Guroos. The word ఆది includes శ్రవణ &c., listening to the teachings &c., of the Guroos. 'ఆదిశబ్దేన శ్రవణాదిగ్రృహ్యతే'.

సంయతేంద్రియః —If one allows his mind to stray away into the external world, he can never attain wisdom "బహిర్ముఖస్యజ్ఞానంనసి ధ్యతి". It is by controlling the senses, the mind can be turned inwards; so the three requisites for the acquisition of knowledge are faith, devotion to the means of attaining knowledge and the conquest over the senses. Prostration &c., are the external and faith &c, are the internal means. The latter is superior to the former. For, the external means may be adopted under the impulse of hypocrisy. It is impossible to be hypocritical when there is real faith &c.

శాస్త్రన్యాయప్రసిద్ధిః :— Instance of శాస్త్రం "తమేవ విదిత్వాఽతిమృత్యుమే తి । జ్ఞానాదేవతు కైవల్యం"; instance of న్యాయ— జ్ఞానాదజ్ఞాననివృత్తిః రజ్జ్వాదౌ; న్యాయః=reason.

అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి నపరో నసుఖం సంశయాత్మనః ॥

యాత్మనః పాపిష్ఠస్యముక్తైరేవ నాస్తీతి న కింతు భావిజన్మన్యయం లోకో మానుషోపి నాస్తి న పరః స్వర్గోపి చ నాస్తి, సంశయః సర్వానర్థబీజం మహాపాపసముద్భవః".

సుఖం:— న సుఖం సంశయే నైవ భోగస్యాప్యసంభవాత్.

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయం।
ఆత్మవంతం నకర్మాణి నిబధ్నంతి ధనంజయ॥ 41

టీక.

హేధనంజయ = ఓ అర్జునుడా! యోగసన్న్యస్తకర్మాణం = జ్ఞానయోగముచేత విడువబడిన కర్మములుకలవాడును, జ్ఞానసంఛిన్నసంశయం = జ్ఞానముచేత భేదించబడిన సందేహముకలవాడును, ఆత్మవంతం = (బ్రహ్మనిష్ఠయందు) అప్రమత్తుడును, (అయిన) వానిని, కర్మాణి = కర్మములు, ననిబధ్నంతి = బంధింపజాలవు.

Him who has relinquished karma by Yoga, whose doubts have been cloven asunder by knowledge, who has possessed self (or is ever wakeful), all karma do not bind, O Dhananjaya! 41

———:0:———

Com. భాష్యం

కస్మాత్ యోగేతి॥ యోగసన్న్యస్తకర్మాణం పరమార్థదర్శనలక్షణేన యోగేనైవ సన్న్యస్తాని త్యక్తాని కర్మాణి యేన పరమార్థదర్శినా ధర్మాధర్మాఖ్యాని తం యోగసన్న్యస్తకర్మాణం కథం యోగసన్న్యస్తకర్మేత్యాహ జ్ఞానసంఛిన్నసంశయం జ్ఞానేనాత్మేశ్వరైకత్వదర్శనలక్షణేన సంఛిన్నః సంశయో యస్య సః జ్ఞానసంఛిన్నసంశయః య ఏవం యోగసన్న్యస్తకర్మా తమాత్మవంతం అప్రమత్తం కర్మాణి గుణచేష్టారూపేణ దృష్టాని కర్మాణి ననిబధ్నంతి అనిష్టాదిరూప ఫలం నారభంతే। హేధనంజయ॥

Wherefor? for, the man whose doubts are torn asunder by the Yoga of realisation of oneness of the self with the Highest, who for that reason has relinquished all karma known as Dharma and Adharma, by virtue of the Yoga of realisation of the highest Being, who is ever mindful of the self, actions do not bind the man,

as they are viewed as the acts of Gunas *i. e.*, they do not produce results, good, bad or mixed. O, Dhananjaya.

———:0:———

తాత్పర్యము.

పూర్వశ్లోకముచేత సంశయము అవలంబింపగూడదని చెప్పబడినది. సంశయమును పోగొట్టుట దుర్లభము గనుక సంశయము నివర్తించిపోవుటకు జ్ఞానమొకటియే తగినకారణమని కృష్ణుడు చెప్పుచున్నాడు. జీవేశ్వరైకత్వజ్ఞానయోగముచేత ఛిన్నమైన సంశయముగలవాడును, గనుకనే జ్ఞానయోగముచేత విడువబడిన సర్వకర్మములు కలవాడును, దేహేంద్రియాదివ్యాపారము సత్వరజస్తమోగుణములనియును ఆత్మధర్మములుకావనియును, ఎరిగి అప్రమత్తుడయినవాడును అయినవానిని గుణచేష్టారూపములగు కర్మములు ఇష్టానిష్టమిశ్రరూపములయిన ఫలములలో నేఫలమును అనగా బంధమును కలిగింపజాలవు.

Notes.

యోగ:—"సర్వమిదమహంచ బ్రహ్మైవ" ఇతి సర్వస్య జగతః స్వస్యచ బ్రహ్మమాత్రత్వదర్శనం యోగః *i. e.*, జ్ఞానయోగము.

సంశయః:— మోక్షః కర్మణావా, జ్ఞానేనవా, జ్ఞానంచ పరోక్షంవా అపరోక్షంవా మోక్షో జ్ఞానేన సిధ్యతివా నవేత్యాదయః సంశయాః.

ఆత్మవంతం :— This word may be explained in two ways. ఆత్మవంతం=అప్రమత్తం=ever watchful *i. e.* Ever mindful that the self is actionless, immutable &c., and that the activity of the body &c., is due to Gunas, satwa &c. ఆత్మవంతం=possessing self. When one under the sway of ignorance fancies that his self is subject to pleasures, sorrows, changes &c., when it is not really so, he is said not to possess the self as he does not know the real nature of his self. In his case his real self is as it were dead; so such a man is called the killer of Atma ఆత్మహనః.

Although the wise man does actions like an ordinary man, his acts do not bind him by producing results which subject him to the cycle of deaths and births. They cannot be the cause of bondage. (ఫలం).

సన్న్యస్తకర్మాణం :— సన్న్యస్త may mean abandoned or సమర్పిత dedicated to Isvara.

తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత ॥ 42

—:0:—

టీక.

భారత = ఓ అర్జునుడా! తస్మాత్ = అందువలన, (జ్ఞానకర్మానుష్ఠానవిషయమునందు సంశయముకలవాడు నశించును గనుక) అజ్ఞానసంభూతం = అజ్ఞానమువలన బుట్టినదియును, హృత్స్థం = హృదయమునందున్నదియును, (అయిన) ఆత్మనః = నీయొక్క, ఏనం = ఈ, సంశయం = సందేహమును, జ్ఞానాసినా = ఆత్మజ్ఞానమనియెడు ఖడ్గముచేత, ఛిత్వా = ఛేదించి, యోగం = (ఆత్మజ్ఞానమునకు సాధనమైన) కర్మయోగమును, ఆతిష్ఠ = చేయుము. ఉత్తిష్ఠ = (యుద్ధముకొరకు) లెమ్ము.

Therefore having cut away this doubt of yours abiding in the heart and originating in ignorance, with the sword of knowledge, pursue the Yoga and arise.

—::0::—

Com. భాష్యం.

యస్మాత్కర్మయోగానుష్ఠానా దశుద్ధిక్షయహేతుకజ్ఞానసంఛిన్నసంశయో న నిబధ్యతే కర్మభిః జ్ఞానాగ్నిదగ్ధకర్మత్వాదేవ యస్మాచ్చ జ్ఞానకర్మానుష్ఠానవిషయే సంశయవాన్ వినశ్యతి॥ తస్మాదితి॥ తస్మాత్పాపిష్ఠం అజ్ఞానసంభూతమజ్ఞానాదవివేకాజ్జాతం హృత్స్థం హృది బుద్ధౌ స్థితం జ్ఞానాసినా శోకమోహాదిదోషహరం సమ్యగ్దర్శనం జ్ఞానం తదేవాసిః తేన జ్ఞానాసినా ఆత్మనః స్వస్యాత్మవిషయత్వాత్ నహి పరస్య సంశయః పరేణ ఛేత్తవ్యతాం ప్రాప్తః యేన స్వస్యేతి విశేష్యేత అత ఆత్మవిషయోఽపి స్వస్యైవ భవతి। ఛిత్త్వైనం సంశయం స్వవినాశహేతుభూతం యోగం సమ్యగ్దర్శనోపాయం కర్మానుష్ఠానం ఆతిష్ఠ కుర్విత్యర్థః। ఉత్తిష్ఠ చ ఇదానీం యుద్ధాయ హే భారతేతి॥

ఇతి శ్రీ పరమహంసపరివ్రాజకాచార్య గోవిందభగవత్పాద
పూజ్యశిష్య శ్రీశంకరభగవత్పాదకృతౌ
గీతాభాష్యే చతుర్థోఽధ్యాయః.

As the man whose doubts have been cloven asunder by means of knowledge which arises when all the impurities have been washed away by the practice of karma-yoga, is not bound by karma by reason of his actions being burnt up by the fire of knowledge, and as the man doubting the results of the practice of Jnana-Yoga and karma-Yoga is riuned, therefore cleave asunder doubt which is most sinful and is born of ignorance and which abides in Budhi, with the sword of knowledge which obliterates the evils of sorrow, folly &c. Having torn asunder all doubt which is the cause of one's own ruin, practise the karma-yoga which is the sure means to the acquisition of perfect knowledge. Stand up for fight, O Bharata. ఆత్మనః means స్వస్య=of one's own, as the doubt is concerning the self; As one's doubt cannot be cut by another, it follows that ఆత్మనః means one's own as the doubt concerning the self becomes one's own.

తాత్పర్యము.

అపరిశుద్ధతను నశింపచేయుటకు దగినకారణమైనజ్ఞానముచేత ఛేదింపబడిన సంశయములుకలవాడు లోకసంగ్రహముకొరకు కర్మయోగమును అవలంబించినను అందువల్ల జ్ఞానాగ్నిచేత సకలకర్మములను తగలబెట్టినవాడు కనుక కర్మములచేత బద్ధుడుకాడు. మరియును జ్ఞానకర్మానుష్ఠానమునందు సంశయముకలవాడు నశించును. కాబట్టి (తస్మాత్) శోకమోహాదిదోషహరమగు ఆత్మజ్ఞానాసిచేత ఆత్మవిషయసంశయమును ఛేదించి ఆత్మజ్ఞానసాధనమగు కర్మయోగమును అవలంబింపుము. లెమ్ము క్షత్రియకులమునందుబుట్టిననీవు స్వకులధర్మమగు సమీపించివచ్చినయుద్ధమును చేయుము.

Notes.

ఆత్మనః :—The doubt concerning the self of one can be removed by the knowledge concerning the self of the same man. So the doubt of the self becomes one's own doubt.

అజ్ఞానం:—స్వస్వఅవిక్రియబ్రహ్మాత్మతత్వాదర్శనలక్షణం.

హృత్స్థం :—It may be fancied by the ignorant that doubt is t[he] quality of the self as much as knowledge is and as such it is alm[ost] impossible to cut it away. To remove this false notion the word హృత్స్థం is used to show that doubt resides in Budhi or Chitt[a] హృత్స్థం=చిత్తగతం.

జ్ఞానాసినా :— The only sure means of removing doubt is knowledge; no other can cut the knots of doubts as knowledge can.

ఉత్తిష్ఠ :— Arjuna is qualified for Karma-Yoga "కర్మణ్యేవాధికారస్తే..." Karma-Yoga teaches that one should perform one's duty. The duty of a Kshathriya is fighting. So Arjuna a first rate Kshathriya warrior is advised by Krishna to apply himself to Karma-Yoga and not to withdraw from fight already commenced, Unkhathriya-like "ప్రవృత్తేశస్త్రసంపాతే".

ఇతి శ్రీభగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే జ్ఞాన
యోగోనామ చతుర్థోధ్యాయః.

